క్లుప్తంగా

శ్రీకాళహస్తికి కూరగాయల వితరణ



లారీని పంపుతున్న ప్రసాద్ దంపతులు

నంద్యాల(వ్యవసాయం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి పట్టణానికి చెందిన ప్రముఖ కూరగాయల వ్యాపారి ఎల్.ప్రసాద్ ఆధ్వర్యంలో 10 టన్నుల కూరగాయల లారీని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి పంపారు. ప్రసాద్ దంపతులు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా కూరగాయలు అందజేస్తున్నామని చెప్పారు.

ధర్మాన్ని ఆచరించాలి

ఆళ్లగడ్డ: విద్యార్థి దశనుంచే ధర్మాన్ని ఆచరించాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ అన్నారు. ఆదివారం స్థానిక రామలింగారెడ్డి కల్యాణ పండపంలో హాదియా మకాతిబ్ వార్షిక సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాపంచిక విద్యతో పాటు తన ధర్మం గురించి తెలుసుకోవాలన్నారు. వైజ్ఞానికచర్చలు, ఖురాన్ కీర్తనలు తదితర అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మహబూబ్‌బాషా మౌలానాలు అక్రమ్‌సాహెబ్, అలీ మహ్మద్, మగ్బుల్ సాబ్, యాసీన్ సాహెబ్, వక్త సయ్యద్ సాబ్ పాల్గొన్నారు.

వైభవంగా మేధా జ్ఞాన సరస్వతి హోమం



సరస్వతి హోమంలో పాల్గొన్న విద్యార్థులు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన అమ్మవారి శాలలో ఆదివారం పది, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం మేధా జ్ఞాన సరస్వతి హోమాన్ని శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వాసవీ మాత మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించచ్చారు. సరస్వతి దేవి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం సరస్వతి హోమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవనాశి మహేష్ మాట్లాడుతూ పిల్లల్లో పరీక్షల భయాన్ని తొలగించేందుకు, మానసిక ధైర్యం, జ్ఞానాన్ని పెంపొందించడం కోసం ఈ మహాయజ్ఞాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంతోనే మనుగడ



ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోస్పాడు: మానవాళి మనుగడ ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, ప్రకృతి వ్యవసాయ పితామహుడు పాలేకర్ శిష్యుడు విజయరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రం గోస్పాడులో ఆదివారం చిరుధాన్యాల ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో గోశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పరిసరాల్లో దొరికే వస్తువులతో సూక్ష్మ వ్యవసాయం చేయాలని చెప్పారు. ప్రకృతి ప్రేమికుడు దిలీప్, సంఘం ప్రధాన కార్యదర్శి రాజేష్ రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి, డ్రిస్టిక్ ప్రోగ్రాం మేనేజరు నరేంద్రారెడ్డి, అడిషనల్ డీపీఎం సలీం బాషా పాల్గొన్నారు.

95.75 శాతం పింఛన్ల పంపిణీ

నంద్యాల(న్యూటౌన్): జిల్లాలో పింఛన్ల పంపిణీ ఆదివారం కూడా కొనసాగింది. డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 2,23,601 ఉండగా ఇప్పటి వరకు 2,14,105 మందికి 95.75 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

డీఎస్సీ అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

నంద్యాల(న్యూటౌన్): ఉపాధ్యాయ నియామక పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈఓ సుధాకర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న వెంటనే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, తప్పులు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించాలన్నారు. తప్పులు ఉంటే పరీక్ష కేంద్రం వద్ద డిపార్టుమెంట్ అధికారిణి సంప్రదించాలని పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి 9గంటల్లోపు, మధ్యాహ్నం పరీక్షలు రాసే వారికి 12.30 నుంచి 1.30 గంటల్లోపు పరీక్ష కేంద్రానికి అనుమతిస్తారన్నారు. పేరు పూర్తిగా తప్పు వస్తే పరీక్ష కేంద్రంలో పేరు మార్చడం జరగదన్నారు.వారిని పరీక్షకు అనుమతించరని స్పష్టం చేశారు. కనీసం రెండు రోజుల ముందు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలన్నారు. టెట్ 2024 రాసిన అభ్యర్థులు డీఎస్సీకి హాజరు కావచ్చన్నారు.

సిరులు పండాయి



తాను పండించిన తెల్లశనగలను చూపుతున్న ఈ రైతు పేరు ఏసుపాదం, క్రిష్టిపాడు వాసి. ఈయనకు 20 ఎకరాల పొలం ఉంది. అంతా మెట్ట కావడంతో ఏటా వర్షాధారిత పంట అయిన శనగనే సాగుచేస్తాడు. ఈ సారి వర్షాలు ముఖం చాటేయడంతో కేసీ కింద ఉన్న హరివరం ఛానల్ కింద నాలుగు ఎకరాల్లో తెల్ల శనగ మాత్రమే సాగుచేశాడు. నాలుగు ఎకరాలకు 30 క్వింటాళ్ల వరకు దిగుబదులు వచ్చాయి. ప్రస్తుతం క్వింటా రూ.10వేలకు పైగా మార్కెట్లో ధర పలికింది. దీంతో రూ.3లక్షల వరకు లాభాలను ఆర్జించాడు. పంట సాగుకు ఎకరాకు రూ.20వేలు వెచ్చించినా రూ.2.40లక్షలు ఆదాయం లభించినట్లేనంటున్నాడు.



అర్జునాపురంలో కల్లాల్లో ఆరబోసిన జొన్నలు.



దొర్నిపాడులో విరగ్గాసిన పత్తి పంట

- రైతులను వరించిన పంటలు
- దిగుబడులను పెంచిన వర్షాభావ పరిస్థితులు
- ఆదుకున్న కేసీ, కుందూ
- విస్తారంగా సాగుచేసిన తెల్ల జొన్న పత్తి, శనగ

మండలంలో సాగుచేసిన తెలుపు రంగు పంటల వివరాలు

పంట రకం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	దిగుబడి (ఎకరానికి)	ధర
తెల్లశనగ	2,500	3 - 6 క్వింటాళ్లు	రూ.10 వేలు (క్వింటాకు)
పత్తి	1,550	10-15 క్వింటాళ్లు	కమర్షియల్ పత్తి క్వింటా రూ.7500, విత్తన పత్తి విత్తనాలు క్వింటా రూ.60వేలు
జొన్న	7,650	20-20 క్వింటాళ్లు	క్వింటా రూ.2500- 3000, ఆర్‌బీకేల ద్వారా నాణ్యతను బట్టి క్వింటాకు రూ.3,180 కొనుగోలు చేస్తుంది.

దొర్నిపాడు: తీవ్ర వర్షాభావం నెలకొన్నప్పటికీ ప్రభుత్వం విడతల వారీగా కేసీ కెనాల్ ద్వారా సాగు నీటిని అందజేయడం, కుందూనది నీరు ఆదుకోవడంతో మంచి దిగుబడులు లభించాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఇక పంటలు పండినట్లేననుకున్న రైతాంగం.. ఆశతో పంటలు సాగు చేశారు. ఎన్నడూ లేనట్లుగా తెగుళ్ల అతి తక్కువగా ఉండటం, దిగుబడి కూడా రావడం, ధర మరింతగా ఉండటంతో లాభాలు మూటగట్టుకున్నారు.

కురిపించిన సిరులు.. : పంటలను రైతులు తెలుపు, ఎరుపు, పసుపు రంగుల్లో పేర్కొంటారు. ఇక జొన్న పంటలో అయితే తెలుపు, ఎరుపు, పసుపు వంటి వర్ణాలను సాగుచేస్తారు. అవి కూడా రంగును బట్టి ధర ఉంటాయి. వీటిలో అత్యధికంగా తెలుపు రంగు జొన్నలను జొన్నరొట్టెలు, సంగటికి ఉపయోగిస్తారు. తెల్లజొన్న క్వింటా రూ.2,500 నుంచి రూ.3వేల వరకు ఉంది. అలాగే శనగలో ఎరుపు (జేజే11), తెలుపు(కాబూలి) వంటి రెండు రకాలు ఉన్నాయి. వీటిలో తెల్లశనగకు ఈ సారి క్వింటా రూ.10 వేలకుపైగా ధర పలుకుతుంది. ఇక పత్తిని తెల్లబంగారం అని పిలుస్తారు. ప్రస్తుతం కమర్షియల్ పత్తి క్వింటా రూ.7,500, అదే విత్తన పత్తి విత్తనాలు అయితే క్వింటా రూ.60వేల వరకు ఉంది. అలాగే దూది కూడా కిలో రూ.135 వరకు పలుకుతుంది. విత్తన పత్తి విత్తనాలు ఎకరానికి 5 నుంచి 6 క్వింటాళ్ల వరకు వచ్చాయి.

పత్తి కాసులు కురిపించింది..



నేను 8 ఎకరాల్లో విత్తన పత్తి సాగు చేశా. ఎకరానికి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. క్వింటా విత్తనాలు రూ.60వేల పలికింది. అంటే ఎకరానికి రూ.3.60 లక్షలు వచ్చింది. అలాగే కమర్షియల్ పత్తి కూడా 5 క్వింటాళ్ల వరకు వస్తుంది. అది కూడా క్వింటాకు రూ.7,500 పలుకుతోంది. పెట్టుబడులు పోయినా ఎకరాకి రూ. 2లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం విడతల వారీగా కేసీకి సాగునీరు అందించడం వల్లనే పంటలు చేతికి వచ్చాయి. -వాసుడు, చాకరాజువేముల

మంచి దిగుబడులు వచ్చాయి



ఈ సారి నాలుగు ఎకరాలతో పాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకొని తెల్లజొన్న వేశా. ఎకరానికి 15- 20 బస్తాల వరకు దిగుబడులు వచ్చాయి. ధర క్వింటా రూ.2500 పైగా ఉండటంతో లాభం వచ్చింది. పెట్టుబడులు పోయి 14 ఎకరాలకు రూ.2.10 లక్షల వరకు ఆదాయం వచ్చింది. -శ్రీను, అర్జునాపురం

రైతుల కళ్లల్లో ఆనందం చూశాం



రైతులు నీటి ఆధారిత పంటలైన మిరప, పత్తి, వరి విస్తారంగా వేశారు. వర్షాలు పూర్తిగా ముఖం చాటేశాయి. జలాశయాల్లో సాగు నీరు అరకొరగా ఉంది. అప్పటికే రూ.లక్షల్లో పెట్టుబడులు వెచ్చించారు. కేసీ, కుందూకు సాగునీరు విడతల వారీగా నీరు వదలడంతో రైతులు గట్టెకారు. పంల దిగుబడులతో పాటు గిట్టుబాటు ధర కూడా ఉండటంతో వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నాం .ప్రస్తుతం జొన్న నాణ్యతను బట్టి క్వింటాకు రూ.3,180 ధరతో ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుంది. - సునీత, ఏఓ, దొర్నిపాడు

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



అహోబిలంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

ఆళ్లగడ్డ: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. ఆదివారం సమస్యాత్మకమైన ఆళ్లగడ్డ, అహోబిలం తదితర పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. డీఎస్పీ షర్ఫుద్దీన్, రూరల్ సీఐ హనుమంతునాయక్, రూరల్ ఎస్ఐ నరసింహులు ఉన్నారు.

వ్యవసాయ విద్యుత్ వేళలు

ఉయ్యాలవాడ : మండలంలోని రైతులకు పగటిపూట ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఏఈ గురప్ప తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి వారం పాటు సుద్దమల్ల, మాయలూరు ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఇంజేడు, కొండుపల్లె, హరివరం, ఎస్.కొత్తపల్లె, అక్కంపల్లె ఫీడర్ల కింద నున్న గ్రామాలకు ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని వివరించారు.

నేడు స్పందన

ఉయ్యాలవాడ : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ ఆదివారం తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ

శిరివెళ్ల: గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని డీఎస్పీ షర్ఫుద్దీన్ తెలిపారు. ఆదివారం మండలంలోని గోవిందపల్లెలోని పోలింగ్ బూత్‌లు, పికెటింగ్‌ను తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గతంలో గ్రామంలో జంట హత్యలు జరిగాయని, గ్రామాన్ని అత్యంత సమస్యాత్మక గ్రామంగా గుర్తించామని చెప్పారు. నియోజకవర్గంలో 410 మందిని బైండోవర్ చేశామన్నారు. సీఐ చంద్రబాబు, ఎస్ఐ సురేష్, ఉప సర్పంచు ఇందూరి శేషారెడ్డి పాల్గొన్నారు.

కొనుగోళ్లలో ఉదారంగా వ్యవహరించండి

నంద్యాల(సెంట్రల్): మద్దతు ధరకు జొన్న కొనుగోలు విషయంలో అధికారులు మరీ కఠినంగా వ్యవహరించడం ఇబ్బందికరమని నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ దేరెడ్డి మహేశ్వరరెడ్డి అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని శనివారం పలువురు రైతుల దిగుబడులను అధికారులు వెనుక్కు పంపించారని తెలుసుకున్న ఆయన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి ఆదేశాలతో స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని సెంట్రల్ వేర్ హౌస్ వద్దకు చేరుకుని అధికారులు, రైతులతో మాట్లాడారు. పౌరసరఫరాల డీఎం రాజు నాయక్‌తో మాట్లాడుతూ సమస్యపై ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డిని కలిసి విన్నవించారని తెలిపారు. రైతులు తెస్తున్న సరకులో కోత యంత్రాల వల్ల కాస్త ముక్కలు ఉన్నాయని వ్యర్థాలు లేవన్నారు.

బీజేపీతో జత కట్టడం హేయం

నంద్యాల(న్యూటౌన్): తెలుగుదేశం, జనసేన పార్టీలు తమపై ఉన్న కేసులను మాఫీ చేసుకునేందుకు బీజేపీతో జత కట్టడం హేయమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, ప్రైవేటీకరణపై కేంద్రాన్ని నిలదీయకుండా బీజేపీతో కుమ్మక్కు అవుతున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ప్రజల గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆయా పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఏ.సుబ్బరాయుడును రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, ప్రసాద్, సోమన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇది కాదా అభివృద్ధి?

శిరివెళ్ల: మండల కేంద్రాల నుంచి గ్రామాలకు బీటీ రోడ్లు, పల్లెల్లో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, మంచి నీటి వసతి, ఇంటింటికీ కుళాయి, గ్రామంలోనే సచివాలయం, ఆర్బీకే, పీహెచ్‌సీ భవనాలు, లింక్ రోడ్లు, వాగులు, వంకలపై భారీ వంతెనలు, సబ్‌స్టేషన్లు వీటన్నింటినీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులు.. ఇది కాదా అభివృద్ధి అంటే.. మీ దృష్టిలో కేవలం ప్రజలు కాకుండా మీరు, మీకు సంబంధించిన మనుషులు బాగు పడితేనే అభివృద్ధికి నిర్వచనమా అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని మూడు గ్రామ పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కోటపాడులో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.23.49 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.30 లక్షలతో ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాల, ప్రహరీ, రూ.4 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వెంకటాపురంలో రూ.7.80 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్డు, చెన్నూరులో రూ.13 లక్షల గడప గడపకు మన ప్రభుత్వ నిధులతో వేసిన సిమెంట్ రోడ్డు, రూ.43లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం గోడౌన్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో శిరివెళ్ల మండలంలో రూ.55 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామాల్లో రూ.5.50 కోట్లతో 70 సిమెంట్ రోడ్లు వేశామన్నారు. మన బడి నాడు-నేడు కింద 38 ప్రభుత్వ పాఠశాలలను రూ.5.40 కోట్లతో తీర్చిదిద్దామని చెప్పారు. రూ.2.75 కోట్లతో మురుగు కాల్వల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. వీటన్నింటినీ చూసైనా ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని టీడీపీ నాయకులకు హితవు పలికారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, సర్పంచులు దూదేకుల ఉశేనిబీ, కందుల మల్లేశ్వరి, చిట్టిబాబు, జింకల నాగన్న, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, సహకార సంఘాల చైర్మన్ జింకల శివలింగం, మేర్వ చిన్ననాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కేడెం సాలరాజు, యర్రగుంట్ల, కామినేనిపల్లె సర్పంచులు అయ్యలూరి సుభహాన్, మేర్వ చిన్న నరసంహారెడ్డి, నాయకులు ప్రసాదరెడ్డి, తిరుపతిరెడ్డి, శనిగ రమణారెడ్డి, గురజాల శ్రీనివాసరెడ్డి, గుర్రప్ప, సుధాకరరెడ్డి, నాగభూషణంరెడ్డి, కుల్లాయ్‌రెడ్డి, చౌదరి పాల్గొన్నారు.



కోటపాడులో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల

వైఎస్సార్‌సీపీలో చేరిక

నంద్యాల(అర్బన్): పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ పురందర్‌కుమార్, మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనకు చెందిన 200 మంది యువకులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై చేరుతున్న వలసలతో ప్రతిపక్ష పార్టీలు ప్రవాహంలో కొట్టుకుపోతాయన్నారు. నాయకులు నాగేంద్ర, జోసెఫ్, రబ్బాని, సాయి, వెంకటేశ్వర్లు, రామ్మోహన్, ఆనంద్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శిల్పారవి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

రిజిస్ట్రేషన్లతో లబ్ధిదారులకు సర్వహక్కులు

- గూడు వసతి కల్పించిన వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- పేదల ఇళ్ల స్థలాలపై టీడీపీవి దుర్మార్గపు ఆలోచనలు
- ఎమ్మెల్యే శిల్పా రవి



పేదలకు స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, పీపీ నాగిరెడ్డి

నంద్యాల(అర్బన్): ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్లతో లబ్ధిదారులకు వాటిపై సర్వహక్కులు వర్తించనున్నాయని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు సర్వహక్కులు కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. స్థానిక టౌన్‌హాల్‌లో ఆదివారం నంద్యాల, గోస్పాడు మండలాలకు చెందిన 1,489 మంది అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పూర్తయిన డాక్యుమెంట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు అరకొరగా ఇళ్ల పట్టాలు మాత్రమే ఇచ్చారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ముందుచూపుతో పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తుందన్నారు. తద్వారా ఆ స్థలాలపై వారికి సర్వహక్కులు వర్తిస్తాయని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 9,818 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, నంద్యాల మండలం చాపిరేవుల, చాబోలు, కొత్తపల్లె, బిల్లలాపురం గ్రామాల్లో పేదలకు పంపిణీకి సిద్ధం చేసిన ఇళ్ల స్థలాలపై ప్రతిపక్ష టీడీపీ నాయకులు దుర్మార్గమైన ఆలోచనలతో కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ప్రహ్లాదరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు ప్రభాకర్, సైమాన్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పురుషోత్తంరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పోలియో నివారణ సామాజిక బాధ్యత



పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి



పోలియో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు, డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

నంద్యాల టౌన్/(అర్బన్): పల్స్ పోలియో నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే శిల్పా రవికిశోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రామకృష్ణ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించడం వల్ల పిల్లలకు ఆరోగ్య కరమైన భవిష్యత్తు ఇవ్వగలమన్నారు. కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ పట్టణంలోని బొమ్మలసత్రంలోని నలంద పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఏ కారణాల చేతనైనా రాలేకపోయిన వారి పిల్లలను గుర్తించి సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ తిరిగే చుక్కలు వేస్తారని చెప్పారు. డీఐఓ ప్రసన్న లక్ష్మి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల మండలంలో..

మండలంలోని గ్రామాల సచివాలయాలు, పాఠశాలల ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సౌభాగ్యం, ఈఓఆర్‌డీ మహీధర్‌రెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ షహలామ్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించారు. రాయమాల్పురంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఆళ్లగడ్డ: పోలియో రహిత సమాజమే కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు.

దొర్నిపాడు:మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమం వందశాతం నమోదు చేసినట్లు వైద్యాధికారి నాగేంద్ర ఆదివారం తెలిపారు. 14 గ్రామాల్లో ఉన్న 0-5 లోపు ఉన్న 1,580 మంది చిన్నారులకు 18 బూత్‌ల్లో పోలియో చుక్కలు వేసినట్లు చెప్పారు.

శిరివెళ్ల: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 3,990 మంది చిన్నారులకు గాను 21 బూత్‌ల ద్వారా 3,876 మందికి చుక్కలు వేశారు. మండల కేంద్రంలో జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఏంపీపీ నాయక్ వసీం, సర్పంచు సాలమ్మ, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, ఆయా గ్రామాలలో సర్పంచులు చుక్కలు వేశారు. ఫ్యామిలీ డాక్టర్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీశ్‌రెడ్డి కార్యక్రమాన్ని పరిశీలించారు.

రుద్రవరం: మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం వైద్య బృందం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.రుద్రవరం పీహెచ్‌సీ పరిధిలో 0నుంచి 5 సంవత్సరాలలోపు 3,568 మంది చిన్నారులు ఉండగా 3,543 మందికి చుక్కలు వేసి 99.2శాతం పూర్తి చేసినట్లు వైద్యులు నవీన్ తెలిపారు. ఆలమూరు పీహెచ్‌సీ పరిధిలో 2,561 మంది ఉండగా 2,517 మందికి వేసి 98 శాతం అయ్యిందని వైద్యాధికారి అమర్‌నాథరెడ్డి,నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో 746 మందికి గాను 733 మందికి చుక్కలు వేసి 98.2 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి బాబు తెలిపారు. కార్యక్రమాన్ని ఎఫ్‌డీపీ జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

చాగలమర్రి: చిన్నారుల భవిష్యత్‌కు రెండు పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ తులసమ్మ, ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా.రఫీ, ఉప సర్పంచ్ షేక్.మహమ్మద్ సోహెల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారుకుల చుక్కలు వేశారు. కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ పోగ్రాం అధికారి జగదీష్‌చంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 32 బూత్‌లలో 5,868 మంది చిన్నారులుండగా 5,688 మందికి పోలియో చుక్కలు వేసి 97 శాతం పూర్తి చేశామని చెప్పారు.

ఉయ్యాలవాడ : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు సురక్షిత ఆరోగ్యాన్ని ఇస్తుందని గ్రామ సర్పంచ్ మేకల ఓబులేస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లో చిన్నారికి ఆరోగ్య సిబ్బందితో సర్పంచ్ పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని పెద్దయమ్మనూరు, మాయలూరు, ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 0-5 సంవత్సరాల్లోపు చిన్నారులు 6,663 మందికి గాను 6,420 మంది చిన్నారులకు పోలియో చుక్కలు ఏర్పాటు చేసిన బూత్ కేంద్రాల్లో వేశారని వైద్యాధికారులు విజయదుర్గ, వెంకటసుబ్బయ్య, రాబర్ట్ కెనడీలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉయ్యాలవాడ : స్థానిక మోడల్‌స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పాఠశాలల ఈ నెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారి అప్లికేషన్లను తల్లిదండ్రులు పాఠశాలలో అందజేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, రూ.75, బీసీ, ఓసీలు రూ.150 ఫీజు చెల్లించాలని చెప్పారు.

సంఘమిత్ర సేవలు ప్రశంసనీయం

నంద్యాల(వ్యవసాయం): సేవా భారతి అనుబంధ సంస్థ సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సేవలు ప్రశంసనీయమని ఆత్మకూరు సీడీపీఓ లీలావతి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రథమనంది దేవస్థానంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో బాలమేళా వార్షికోత్సవం అలరించింది. నాగసుబ్బారెడ్డి దేశం కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, సురేంద్ర పాల్గొన్నారు.